* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *

**30-11-13 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం**

# "మధురమైన పిల్లలూ - సేవా వృద్ధి కొరకు కొత్త విధానాలను కనుగొనండి, గ్రామ గ్రామాలలోకి వెళ్ళి సేవ చేయండి, సేవ చేసేందుకు జ్ఞాన పరాకాష్ఠ కావాలి."

**ప్రశ్న:-** *బుద్ధి ద్వారా పాత ప్రపంచమును మరిచిపోతూ ఉండేందుకు సహజమైన యుక్తి ఏమిటి?*

**జవాబు:-** *ఇంటిని ఘడియ, ఘడియ స్మృతి చేయండి. ఇప్పుడిక మృత్యులోకం నుండి లెక్కాచారాలను తీర్చుకుని అమరలోకంలోకి వెళ్ళాలి అని బుద్ధిలో ఉండాలి. దేహము నుండి కూడా బెగ్గర్లుగా అవ్వాలి, ఈ దేహము కూడా మనది కాదు, ఇటువంటి స్థితి ఉన్నట్లయితే పాత ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ పాత ప్రపంచంలో ఉంటూ మీ పరిపక్వ స్థితిని తయారుచేసుకోవాలి, ఏకరస స్థితికొరకు కష్టపడాలి.* 2

---

***గీతము:- మాతా, ఓ మాతా... ఓం శాంతి.***

భారతదేశంలో జగదాంబ మహిమ ఎంతగానో ఉంది. జగదాంబను గూర్చి భారతవాసులకు తప్ప ఇంకెవరికీ తెలియదు. పేరు విన్నారు, తనను ఈవ్ అనగా బీబీ అని కూడా అంటారు. బీబీ మరియు మాలిక్ లేకుండా రచనను రచించలేరని ఇప్పుడు పిల్లలైన మీ బుద్ధిలో ఉంది. తప్పకుండా జగదాంబ ప్రకటితమవ్వవలసి ఉంటుంది. తాను తప్పకుండా ఉంది, కావుననే గాయనము చేస్తారు. భారతదేశపు మహిమ ఎంతగానో ఉంది. స్వర్గము అని కూడా అంటారు, అలాగే భారతదేశమే ప్రాచీనమైనదని కూడా వారికి తెలుసు. కావున తప్పకుండా స్వర్గము ఉండాలి. ఈ విషయాలను ఈశ్వరీయ సంతానమైన మీరు తప్ప ఇంకెవరూ అర్థం చేసుకోలేరు. ఎవరైతే కల్పపూర్వము అర్థం చేసుకున్నారో వారే వస్తూ ఉంటారు. ప్రదర్శిని జరుగుతుంది, కల్పపూర్వం కూడా చేసి ఉంటాము అని భావిస్తారు. అందరికీ అర్థం చేయించేందుకు పదాలు చాలా బాగున్నాయి. మీరు పవిత్ర ఆత్మలు, పవిత్రత ద్వారా మీరు ప్రకాశ కిరీటమును పొందుతారు. ఎవరైతే దానపుణ్యాదులను చేస్తారో వారిని కూడా పుణ్యాత్మలు అని అంటారు. వారిని ఆంగ్లంలో ఫిలాంత్రఫిస్ట్ అని కూడా అంటారు. పవిత్రులను వైస్‌లెస్ అని అంటారు. వేరు వేరు పదాలు ఉన్నాయి. భారతదేశంలో దానపుణ్యాదులు ఎంతగానో జరుగుతాయి. కాని, ఎక్కువగా గురువులకే దానం చేస్తారు. వారిని పవిత్ర ఆత్మలు అని అనవచ్చు కాని పుణ్య ఆత్మలు అని అనలేరు. వారు దాన పుణ్యాదులు చేయరు, వారు స్వయమే దానపుణ్యాదులు తీసుకుంటారు. కావున వీరందరి నుండి బుద్ధియోగము తెగిపోయి బాబాతో జోడింపబడేందుకు ఇది సరి కాదు, వీరందరినీ ఉద్ధరించేది నేనే అని బాబా అర్థం చేయించవలసి ఉంటుంది. మీరు జ్ఞానసాగరుని నుండి వెలువడిన జ్ఞానగంగలు. నిజానికి గంగ అన్న పదము సరైనది కాదు, కాని గాయనము కొనసాగుతూ వస్తోంది, కావుననే అలా పోల్చబడుతుంది. బాబా వచ్చి పాత ప్రపంచపు పాత వస్తువులనన్నింటినీ కొత్తగా తయారుచేస్తారు. స్వర్గము కొత్త వస్తువు, కొత్త వస్తువు సమాచారమును గూర్చి తండ్రికే తెలుసుకాని ప్రపంచానికి తెలియదు.

భగవానువాచ అని ఉంది కాని గీతలో కృష్ణుని పేరును వేయడంతో అందరి బుద్ధియోగము తెగిపోయింది, కావున సర్వవ్యాపి అని అనేసారు. కృష్ణునితో అనేకుల బుద్ధియోగము ఉంది. ఎక్కడ గీతకు గౌరవము ఉన్నా అక్కడ కృష్ణునికి గౌరవమున్నట్లే. నిజానికి తండ్రి మహిమ రూపీ టోపి పిల్లలపైకి వచ్చేసింది, ఇది కూడా డ్రామాలో రచింపబడి ఉంది. ఈ విషయాలను బాబా వచ్చి అర్థం చేయిస్తారు.

ఎవరైనా వచ్చినప్పుడు వీరితో మీ సంబంధము ఏమిటి అని ప్రతి ఒక్కరి వృత్తిని గూర్చి అడగండి అని బాబా పదే పదే అర్థం చేయిస్తారు. బాబా మంచి ప్రశ్నావళిని తయారుచేశారు, సేవ అయితే చాలా బాగా జరగగలదు. సేవ జగదాంబ మందిరంలో చాలా బాగా జరగగలదు, ఈ జగదాంబ సృష్టిని

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *



రచించే మాత, మరి తాను ఏ ప్రపంచమును రచిస్తుంది అని అర్థం చేయించండి. తప్పకుండా కొత్త ప్రపంచాన్నే రచిస్తుంది. అచ్ఛా, ఈ మాతకు తండ్రి ఎవరు, తనకు ఎవరు జన్మనిచ్చారు? మనుష్యులు ముఖవంశావళి అర్థమును కూడా అర్థం చేసుకోరు. తనకు పరమపిత పరమాత్మయే జన్మనిచ్చారని మీకు తెలుసు, పిల్లలైన మీరే అర్థం చేయించవలసి ఉంటుంది. జగదాంబ ముఖవంశావళి, కానీ ఎలా? పరమపిత పరమాత్మ అయితే నిరాకారుడు. బ్రహ్మ తనువు ద్వారా అని అర్థం చేయించబడుతుంది. ఏ విధంగా పరమపిత పరమాత్మ వచ్చి ఈ బ్రహ్మను దత్తత తీసుకున్నారో అలాగే ఈ కూతురిని కూడా దత్తత తీసుకున్నారు. ఈ విషయాలు అందరి బుద్ధిలోను స్థాయిగా కూర్చోవు, ఘడియ ఘడియ మర్చిపోతారు. పిల్లలైతే ఎంతో సేవ చేయవచ్చు జగదాంబ మందిరంలో పరిచయమును ఇవ్వాలి, తద్వారా వారి బుద్ధియోగము కూడా బాబాతో జోడింపబడుతుంది. జగదాంబ కూడా తనతో యోగమును జోడిస్తుంది, కావున మనం కూడా తనతో యోగమును జోడించాలి. క్రింద జగదాంబ తపస్సులో కూర్చుంది, తన మందిరము పైన ఉంది, క్రింద రాజయోగ తపస్సును చేస్తున్నారు, మళ్ళీ సత్యయుగంలో రాజరాజేశ్వరిగా స్వర్గాధిపతిగా అయింది, ఇప్పుడు ఇది కలియుగము, మళ్ళీ ఎప్పుడైతే తపస్సులో కూర్చుంటుందో అప్పుడే స్వర్గాధిపతిగా అవుతుంది కదా! మీ బుద్ధిలో ఈ జ్ఞానమంతా ఉండాలి. మనుష్యులకు ఈ సత్యమైన సలహాను ఇవ్వడం జరుగుతుంది. మీరు ప్రతి ఒక్కరి పరిచయమును ఇస్తారు, కాని ఎవరి బుద్ధిలోను అంత త్వరగా కూర్చోజాలదు. ఎప్పుడైతే సేవలో నిమగ్నమవుతారో అప్పుడే అది కూర్చోగలదు. చిత్రాలు కూడా చాలా బాగా తయారై ఉన్నాయి. లక్ష్మీనారాయణుల మందిరంలోకి వెళ్ళి మీరు అర్థం చేయించవచ్చు నా భక్తులకు వినిపించండి అని బాబా అంటారు. భక్తులు తప్పకుండా మందిరాలలోనే లభిస్తారు. ఈ లక్ష్మీనారాయణుల చిత్రాలేవైతే ఉన్నాయో వారు స్వర్గాధిపతులు అని అందరూ అంటారు. అచ్ఛా మరి ఇప్పుడు ఇదేమిటి అని అడిగితే తప్పకుండా కలియుగము అనే అంటారు. కలియుగంలో అంతా దుఃఖమే దుఃఖము. మరి వీరికి రాజ్యాధికారము ఎలా లభించింది, ఇది మీకు తెలుసు, కావున మీరు అందరికీ వినిపించగలరు. ఒక్కరికి అర్థం చేయిస్తే ఇక సత్సంగము పోగవుతుంది. మా వద్దకు రండి అని ఇక అందరూ అంటారు. మందిరాలలో పెద్ద మేళాలు జరుగుతాయి, రాముని మందిరంలోకి కూడా వెళ్ళి తన అక్యుపేషన్‌ను చెప్పవచ్చు మెల్లమెల్లగా యుక్తిగా అర్థం చేయించాలి. బాబా, మేము ఇలా ఇలా అర్థం చేయించాము అని చాలామంది పిల్లలు వ్రాస్తారు కూడా. ఒకరికి అర్థం చేయించడం ద్వారా మళ్ళీ ఇక ఇతరులు కూడా ఆహ్వానమును ఇస్తారు, మా ఇంట్లో కూడా 7 రోజులు భాషణ జరిగితే మంచిది అని అంటారు, మళ్ళీ అక్కడినుండి ఇంకొకరు వెలువడతారు. ఎవరు ఆహ్వానమును ఇచ్చినా, వారికి ఎలా అర్థం చేయించాలంటే ఇక దాంతో వారు వదలకూడదు. భాషణ చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న మిత్రసంబంధీకులు మొదలైనవారు కూడా పోగవుతారు, అలాగే వృద్ధి జరుగుతుంది. సెంటర్ల వద్దకు అంతమంది రాజాలరు, ఇది మంచి యుక్తి, ఈ విధంగా కష్టపడాలి, కష్టపడే విధానము ఏ కొద్దిమందికో వస్తుంది. జ్ఞాన పరాకాష్ఠ కావాలి. బాబా మనకు నేర్పించేందుకు ఎంతదూరం నుండి వచ్చారు! మరి సేవ చేయకపోతే ఉన్నత పదవిని ఎలా పొందుతారు? స్కూల్లో పిల్లలు చాలా మంచి చమత్కారులుగా ఉంటారు, గెంతులేస్తూ ఉంటారు. ఇది కూడా చదువే, ఇది అద్భుతమైన చదువు. ఇందులో వృద్ధులు, యువకులు, పిల్లలు అందరూ చదువుతారు. పేదవారికి ఇది ఇంకా మంచి అవకాశము. నిజానికి సన్యాసులు కూడా పేదవారే. ఎంత గొప్పధనవంతులైన మనుష్యులు తమ వద్దకు పిలుస్తారు! సన్యాసులు ఇళ్ళువాకిళ్ళనూ వదిలి నిరుపేదలుగా అయ్యారు, వారి వద్ద ఏమీ లేదు. మీరు కూడా ఇప్పుడు నిరుపేదలు, మళ్ళీ యువరాజులుగా అవుతారు. వారు కూడా నిరుపేదలే, ఇందులో ఇది పవిత్రత విషయము. మీ వద్ద ఇంక ఏమీ లేదు, మీరు దేహాన్ని కూడా మర్చిపోతారు. దేహ సహితంగా సర్వస్వాన్నీ త్యజించి ఒక్క బాబాకు చెందినవారిగా అవుతారు.

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *



ఎంతగా ఒక్క బాబాను స్మృతి చేస్తారో అంతగా ధారణ జరుగుతుంది. ఏకరసముగా ధారణ జరిగేందుకు కష్టపడవలసి ఉంటుంది. మనం బాబా వద్దకు వెళ్ళాలి, మరి ఈ పాత ప్రపంచమును గూర్చి ఎందుకు ఆలోచించాలి! ఎప్పటివరకైతే పరిపక్వ స్థితి తయారవ్వదో అప్పటివరకు ఈ పాత ప్రపంచము, పాత శరీరంలోనే ఉండాలి.

ఇప్పుడు మీరు గృహస్థ వ్యవహారంలో ఉంటూ పవిత్రంగా అవ్వాలి. ఈ మృత్యులోకము నుండి లెక్కాచారాలు తీరిపోతాయి, ఇప్పుడిక అమరలోకంలోకి వెళ్ళాలి. ఇంటిని ఘడియ, ఘడియ స్మృతి చేయడం ద్వారా పాత ప్రపంచాన్ని మర్చిపోతూ ఉంటారు. గీతలో బాబా ఏమి చెప్పారో చెప్పండి. భగవంతుడినే బాబా అని అంటారు. నన్నొక్కడినే స్మృతి చేయండి అని నిరాకారుడైన బాబా చెబుతారు. యోగాగ్ని ద్వారా మీ వికర్మలు వినాశనమవుతాయి. కృష్ణుడు ఈ విధంగా చెప్పజాలడు. ఈ పాత ప్రపంచమును మరియు పాత దేహమును కూడా వదిలివేయండి అని భగవంతుని మహావాక్యాలు ఉన్నాయి. దేహీ అభిమానులుగా అయి నిరంతరము బాబాను స్మృతి చేయండి. భగవంతుడు నిరాకారుడు, ఆత్మ శరీరమును ధరించి వాక్కులోకి వస్తుంది. బాబా జన్మ తీసుకుని శరీరాన్ని ధరించారు, వారికి శివ అన్న పేరు ఒక్కటే ఉంది. బ్రహ్మా, విష్ణు, శంకరుల ఆత్మలు ఉన్నాయి, వారికి తమ సూక్ష్మశరీరాలు ఉన్నాయి. వీరు నిరాకార పరమపిత పరమాత్మ. వీరి పేరు శివ. తానే జ్ఞానసాగరుడు. బ్రహ్మ విష్ణు శంకరులను రచయిత అని అనరు. రచయిత అని ఒక్క నిరాకారుడినే అంటారు. తాను సాకార రచనను ఎలా రచిస్తారు? కావున వారు వచ్చి బ్రహ్మ ద్వారా అర్థం చేయిస్తారు. తాను కృష్ణుడు కాజాలడు. బ్రహ్మ చేతిలోనే వేదశాస్త్రాలను చూపిస్తారు. బ్రహ్మ ద్వారా స్థాపన అన్న గాయనము కూడా ఉంది. బ్రహ్మ ద్వారా సర్వశాస్త్రాల సారాంశమును వినిపిస్తారు. సాకారుని ద్వారా నిరాకారుడు వినిపిస్తారు. ఈ విషయాలను బాగా ధారణ చేయవలసి ఉంటుంది. భగవానువాచ- నేను రాజయోగాన్ని నేర్పిస్తాను. వినాశనానికి ముందే స్థాపన కూడా తప్పకుండా జరగాలి. మొట్టమొదట స్థాపన జరుగుతుంది, చాలా స్పష్టంగా వ్రాస్తూ ఉంటారు. బ్రహ్మ ద్వారా సూర్యవంశ రాజ్య స్థాపన. వ్రాతలో చాలా మంచి రహస్యము ఉంది. కాని ఎవరైనా కష్టపడి సేవలో నిమగ్నమవ్వాలి. సేవలో నిమగ్నమైపోతే ఆనందం కలుగుతుంది. మమ్మా బాబాలకు కూడా సేవలో ఆనందం కలుగుతుంది. పిల్లలు సేవ చేయాలి. మమ్మానైతే మందిరాలలోకి తీసుకువెళ్ళరు కదా! మమ్మాకు ఎంతో మహిమ ఉంది. పిల్లలు వెళ్ళవలసి ఉంటుంది. వానప్రస్థుల వద్దకు వెళ్ళి మీరు ఎప్పుడైనా గీతను అధ్యయనం చేసారా, గీతా భగవానుడు ఎవరు అని అడగండి. భగవంతుడు ఒక్క నిరాకారుడే. సాకారుని భగవంతుడు అని అనరు, భగవంతుడు ఒక్కరే. ఇందులో సేవ, విచారసాగర మంథనము ఎంతగానో కొనసాగాలి. ప్రాక్టీస్ చేయాలి, బైటకువెళ్ళి ట్రయల్ చేయాలి. జగదాంబను దర్శించుకునేందుకు రోజూ వస్తారు, త్రివేణి సంగమం వద్దకు కూడా మనుష్యులు ఎంతగానో వెళతారు, అక్కడకు వెళ్ళి కూడా సేవ చేయాలి. సేవ చేసినట్లయితే, భాషణ చేసినట్లయితే ఎంతోమంది పోగవుతారు, మా వద్దకు కూడా వచ్చి సత్సంగము చేయండి అని ఆహ్వానమును ఇస్తూ ఉంటారు. మమ్మా బాబాలు ఎక్కడికీ వెళ్ళలేరు, పిల్లలు వెళ్ళగలరు. బెంగాల్‌లో కాళీ మందిరము ఉంది, అక్కడకు కూడా వెళ్ళి ఎంతో సేవ చేయవచ్చు కాళి ఎవరు అన్న విషయంపై భాషణ చేయండి, కాని ధైర్యము కావాలి. ఎవరు అర్థం చేయించగలరో బాబాకు తెలుసు. ఎవరిలోనైతే దేహ అభిమానము ఉంటుందో, వారేమి సేవచేయగలరు? సేవ ప్రమాణమును ఇవ్వరు. సేవను పూర్తిగా చేయకపోతే పేరును అప్రతిష్ఠపాలు చేస్తారు. యోగిలో చాలా మంచి శక్తి ఉంటుంది, అర్థం చేయించేందుకు ఎన్నో పాయింట్లను ఇస్తూ ఉంటారు. కాని మంచి మంచి మహారథులు కూడా మర్చిపోతారు. సేవ అయితే ఎంతో ఉంది, దానిని బేహద్ సేవ అని అంటారు. వారు గౌరవాన్ని కూడా ఎంతో పొందుతారు. ముఖ్యమైనది పవిత్రత విషయం. నడుస్తూ, నడుస్తూ పడిపోతారు. లౌకిక తండ్రి నుండి ఎప్పుడూ

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *



ఎవ్వరికీ నిశ్చయం పోదు. కాని ఇక్కడ బాబా వద్ద జన్మ తీసుకుంటారు, మళ్ళీ ఇటువంటి తండ్రిని కూడా ఘడియ, ఘడియ మర్చిపోతారు! ఎందుకంటే వీరు విచిత్రమైనవారు, ఈ తండ్రికి చిత్రమేమీ లేదు. నన్ను స్మృతి చేయండి మరియు మీరు పవిత్రంగా అవ్వండి, తద్వారా నా వద్దకు వచ్చేస్తారు అని బాబా అంటారు. నేను 84 జన్మల పాత్రను అభినయించాను అని ఆత్మ భావిస్తుంది. ఆత్మలోనే పాత్ర రచింపబడి ఉంది. శరీరంలోనైతే పాత్ర లేదు కదా! ఇంత చిన్నని ఆత్మలో ఎంత భారీ పాత్ర ఉంది! బుద్ధిలో ఈ నషా ఎంతగా ఉండాలి! వ్యవహారంతోపాటు ఈ సేవ కూడా చేయవచ్చు మాతాపితలైతే ఎక్కడికీ వెళ్ళరు. పిల్లలు ఎక్కడికైనా వెళ్ళి సేవ చేయవచ్చు పిల్లలనే లక్కీ సితారలు అని అంటారు. అచ్ఛా!

మధురాతిమధురమైన ఆత్మిక పిల్లలకు మాత పిత బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

***ధారణ కొరకు ముఖ్య సారము :-***

*1. దేహాభిమానాన్ని వదిలి సేవ చేయాలి. విచారసాగర మంథనము చేసి బేహద్ సేవ ప్రమాణమును ఇవ్వాలి.*

*2. ఈ మృత్యులోకం నుండి పాత లెక్కాచారాలనన్నింటినీ తీర్చుకోవాలి. పాత దేహము మరియు పాత ప్రపంచమును బుద్ధి ద్వారా మర్చిపోతూ ఉండాలి.*

**వరదానము - తమ ఉదారతద్వారా సర్వులకు ఆత్మీయతయొక్క అనుభూతిని కలిగించే తండ్రి సమానమైన సర్వంశ త్యాగీ భవ.**

ఎవరి సంకల్పము, స్వభావము, సంస్కారము, నేచర్ బాబా సమానంగా ఉంటాయో వారే సర్వంశ త్యాగులు. బాబా స్వభావమే మీ స్వభావముగా ఉండాలి, సంస్కారములు సదా బాబా సమానంగా స్నేహము, దయ మరియు ఉదారతలను కలిగి ఉండాలి, దీనినే విశాల హృదయము అని అంటారు. విశాల హృదయము అనగా సర్వ ఆత్మీయతల అనుభవము. విశాల హృదయములో తనువు, మనస్సు, ధనము, సంబంధములలో సఫలత వృద్ధి అవుతుంది. సంకుచిత హృదయము కలవారికి శ్రమ ఎక్కువగా, సఫలత తక్కువగా ఉంటుంది. విశాల హృదయులు, ఉదార హృదయులే బాబా సమానంగా అవుతారు, వారిపై తండ్రి రాజీగా ఉంటారు.

**స్లోగన్ - పరిపక్వంగా అయ్యేందుకు పరీక్షలను శుభ సూచకంగా భావిస్తూ హర్షితంగా ఉండండి.**

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *